వెళ్ళిపోయినారు చిట్టచివరగాపోతున్న వ్యక్తి, వెనుదిరిగి ఎందుకో నావైపు చూశాడు నేను చెయ్యిపెట్టి పిలిచినట్టుగా వుందేమో ఆయనకు నాచెయ్యిని తనచేత్తో కలుపుకుని తనవెంట తీసుకవెళ్ళాడు

దోవలో నేనూ ఏంమాట్లాడలేదు.

పది పదిహేనురోజులు గడిచినయి ఎంతో ప్రేమతో చూసేవాడు నన్ను ఒకర్ని చూడనిచ్చేవాడుకాడు నన్ను చాలారోజుల వరకు ఇంట్లోనేవున్నాను అప్పుడే పాత స్నేహితుణ్ణి మరచినట్టుగాకూడా వుంది అప్పుడప్పుడు, పాతస్నేహితుడేనయం అక్కడేఉంటే బావుండేది, ఈయన ఎక్కడికీ తీసుకవెళ్ళడు కూడా——అని పశ్చాత్తాపపడేదాన్ని మనుష్యుల తత్వాలు ఇప్పుడు బాగాతెలిసివచ్చినయి

ప్రాణంఅయినా వదుల్తాడుగాని నన్ను మాత్రం దూరంగా ఉంటానికి (తన చేతుల నుండి) ఇష్టంలేదు

నాకు రెక్కలున్నాలేవు ఎగిరిపోవడానికి ఇంట్లోఎవ్వరూలేరు వంటరిగా కూచుని ఆలోచిస్తున్నాను నాలోకలిగిన ఈమార్పుకు కారణం. ఎక్కడికివెళ్ళినా నిలకడలేదు. పైగా నిస్వంతృప్తి అసలు నాజీవితమే ఒడుదుడుకుల్తో చేరింది జీవితమంటే ఎంతో కులాసాగా దిలాసాగావుంటుందని అనుకున్నాను మొదట్లో. నాలో క్షణక్షణానికి ఈ మార్పులేమిటో అర్థంకాలేదు

కనులు మూసుకుందామన్నా మూతలు పడటంలేదు పట్టపగలు దిక్కుతోచకుండావున్న పరిస్థితుల్లోఉన్నాను నేనేమి ఆలోచిస్తున్నానో నాకేతెలియదు.

. ఎవరో ఓరగావేసిఉన్న తలుపును తెరుచుకుని లోపలికివచ్చారు నాలో ఇది వరకున్న ఉత్సాహంలేదు. నాదగ్గరికి సమీపిస్తున్నకొద్దీ శరీరం కంపిస్తున్నది కళ్ళు ఘట్టిగా మూసుకున్నాను.. ఇంకోళ్ళచేతుల్లోకి పోతున్నాను అరుద్దామంటే నోరురాలేదు. బానిసబ్రతుకు జ్ఞాపకానికివచ్చింది ఎటో ఎటో పారిపోతున్న గుర్రగూబల రహదారి వంటిది నాజీవితం తనువే శాశ్వతంగా నప్పుడు నావిషయం——

నా దురదృష్టజీవితంలోని సంఘటనలు నేను ఇహ చెప్పదలచుకోలేదు.

ఆర్చేవారున్నారా ? తీర్చేవారున్నారా మరి?——

---

# ఎందుకు ప్రేమిస్తాను ?

శ్రీ భాస్కరభట్ల కృష్ణారావు, బి. ఎస్. సి

నిన్నెందుకు ప్రేమిస్తున్నాననా, నీ ప్రశ్న?

నీ పెదిమెల్లోని అరుణారుణకాంతులు, నా హృదయకోరకాన్ని వికసింపజేస్తాయి——

అందుకే నిన్ను ప్రేమించేది.

నీ చల్లనిచూపులు, సూటిగా నా హృదయాంతరాళంలోకి చొచ్చుకొనివెళ్ళి నాలో, నివురుగప్పిన నిప్పుకుమల్లే కలకాలంనుండీ అణగారివున్న కరుణనీ, మానవత్వాన్నీ బొగరితంచేస్తాయి——

కే నిన్ను నేను ప్రేమించేది.

నీ ఒ. వ్వు, నాహృదయాన్ని కదిలించి, అనంతవిశ్వంలోని ఆనందాన్ని ఒక్కుమ్మడిగా ప్రోగుచేసి, నాదృష్టిపథంలో నిలుపుతుంది——

అందుకే నిన్ను నేను ప్రేమించేది.

నువు చిరునవ్వితే, నీనున్నని చెంపల్లో సన్నని గుంటలు పడుతాయి తదేకధ్యాన్నంగా ఆ చిరుగుంటల్ని చూస్తోవుంటే, ప్రపంచమంతా మిథ్య, నీ చెంపల్లోని ఆ వెన్నెలగుంటలే, పరమసత్యాలుగాతోస్తాయి——

ఈ ప్రపంచసత్యాల్ని తెలుసుకోవడానికే నేను నిన్ను ప్రేమించేది.

నీ దృగంచలాలు, తుషారాద్రిని జ్ఞప్తికితెప్పించే ఆ నీ దృగంచలాలు, నీలోని నిర్మలత్వాన్ని స్ఫురింపజేస్తాయి——

అందుకే నేను, నిన్నింతగా ప్రేమించేది.

నీవు నా కళ్ళల్లోకిసూటిగాచూచి, చివరికి ఆ కళ్ళల్లో కూడా నీ ప్రతిబింబాన్నేగాంచి, లజ్జాభరంచేత తలవాల్చిన నీ అపూర్వసౌందర్యం, నన్ను మంత్రముగ్ధుణ్ణిచేసి, జన్మజన్మాంతరముల, మన అవినాభావసంబంధాన్ని, మెరుపుకుమల్లే నాకళ్ళముందు, యిట్టే, మెరిపింపజేస్తుంది——

యిప్పుడైనాతెలిసిందా, నేను నిన్నెందుకు ప్రేమిస్తున్నానో?